క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం

ముషీరాబాద్: జాతీయ డాక్టర్స్‌డే సందర్భంగా ముషీరాబాద్‌లోని ప్రేయర్ పవర్‌చర్చిలో కిమ్స్, సన్‌షైన్ ఆసుపత్రి, సెయింట్ ఎస్తేర్ రాణి ప్రేయర్‌పవర్ చర్చి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 180 మందికి కంటి పరీక్షలు, ఎముకలు, గుండె, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆలిండియా ప్రేయర్ పవర్ చర్చెస్ డైరెక్టర్ శ్యామ్‌అబ్రహం, ప్రతినిధులు మౌనిక, డాక్టర్లు హదసా, నివేదిత, యశ్వంత్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులున్నారు.

నేడు హరనాథ ఆవిర్భావోత్సవం

నల్లకుంట: నల్లకుంట టీఆర్టీకాలనీలోని కుసుమ హరనాథ ఆశ్రమంలో నేడు హరనాథ 158వ ఆవిర్భావోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆశ్రమ పాలకమండలి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఉంటుందని వివరించారు.

నేడు అమ్మవారి ఘటం ఊరేగింపు

అంబర్‌పేట: బోనాల సందర్భంగా నేడు అంబర్‌పేట మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రకటించారు. అమ్మవారు శాకాంబరి అలంకరణలో దర్శనమివ్వనున్నట్లు వారు వెల్లడించారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఘట ఊరేగింపునకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

గ్రీన్ అవార్డు ప్రదానం

చిక్కడపల్లి: మానవాళి మనుగడ పర్యావరణ పరిరక్షణపైనే ఆధారపడి ఉందని పలువురు వక్తలు అన్నారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో గ్రీన్ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర టీవీ థియేటర్స్ సంస్థ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా లోటస్ ల్యాంప్ సంస్థల చైర్మన్ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో అసెంబ్లీ పూర్వ కార్యదర్శి రాజ సదారం, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి తదితరులు పాల్గొని అవార్డులను బహూకరించారు. నిర్వాహకులు ఎన్సీహెచ్ రంగయ్య, సుజాత, ఉమామహేశ్వర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, రవికుమార్, ప్రసాద్, రామ్‌శంకర్ పాల్గొన్నారు.

కేరీర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్‌పై ఉచితశిక్షణ

కాచిగూడ: దూరవిద్యలో ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ (వన్ సిట్టింగ్), డిగ్రీ, పీజీ కోర్సులలో కేరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్‌పై ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆదిత్య ఎడ్యుకేషన్ డైరెక్టర్ సీహెచ్. శ్రీకాంత్ ప్రకటించారు. ఈ అవకాశాన్ని ప్రైవేట్ ఉద్యోగులు, నిరుద్యోగులు, పార్టుటైమ్ ఉద్యోగం చేస్తూ.. ఉన్నత చదువులు చదవాలని కోరుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు దిల్‌సుఖ్‌నగర్, కేపీహెచ్‌బీలోని తమ సెంటర్లలో స్వయంగా సంప్రదించాలని ఆయన కోరారు.

పవర్‌బోర్‌కు మరమ్మతులు

కాచిగూడ: కాశీరామ్ జీరా బస్తీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన సొంత ఖర్చులతో పవర్ బోర్‌కు మరమ్మతులు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర భీష్మ దేవ్ పవర్ బోర్ మరమ్మతు పనులను శనివారం పర్యవేక్షించారు. ఎమ్మెల్యే ఇటీవల బస్తీలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల సత్వర పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు.

రైల్లో నగదు, విలువైన వస్తువుల చోరీ

కాచిగూడ: రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడి విలువైన వస్తువులు చోరీకి గురైన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. అనిరుద్ జైస్వాల్ (18) నాగ్‌పూర్ – కాచిగూడ రైల్లో ప్రయాణిస్తుండగా.. రామగుండం వద్ద తన బ్యాగును చూసుకోగా.. అందులో రూ.లక్ష నగదు, 4 గ్రాముల ఉంగరం, 2 సెల్‌ఫోన్లు, ఐప్యాడ్ కనిపించలేదు. దీంతో బాధితుడు కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం మంచిర్యాల రైల్వే పోలీస్‌స్టేషన్‌కు కేసును బదిలీ చేశారు.

ఆకట్టుకున్న పాటల విభావరి

చిక్కడపల్లి: బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్ గ్లోబల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో నిర్వహించిన పాటల విభావరి ఆకట్టుకుంది. శనివారం గాయకుడు, కార్యక్రమ నిర్వాహకులు టి.రామోజీ ఆధ్వర్యంలో పలువురు గాయనీగాయకులు ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం గీతాలు ఆలపించారు.


ప్రొఫెసర్ డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ చంద్రశేఖర్


వైద్యులను సన్మానిస్తున్న కందగట్ల స్వామి


రామకృష్ణ మఠంలో స్వామి బోధమయానంద తదితరులు


సన్మానిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్


దంత పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రావు


దంత పరీక్షలు చేస్తున్న డాక్టర్ ధనేశ్వరి

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

అంబర్‌పేట/ముషీరాబాద్ జోన్ పరిధిలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి మెరుగైన వైద్య చికిత్స అందించే వైద్యులు ప్రత్యక్ష దైవాలని పలువురు ప్రముఖులు కొనియాడారు. విశిష్ట వైద్య సేవలను అందించిన డాక్టర్లను ఘనంగా సన్మానించగా.. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంతో పాటు ఆరోగ్య నియమాలను పాటించాలని వైద్యులు సూచించారు. – అంబర్‌పేట/ముషీరాబాద్ బృందం


యూపీహెచ్‌సీ డాక్టర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


కేక్ కట్ చేస్తున్న జీహెచ్ఎంసీ సీఎంఓహెచ్ డాక్టర్ పద్మజ


శివంరోడ్డు కార్యాలయంలో డాక్టర్ శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

పార్టీ బలోపేతానికి కృషి

కవాడిగూడ: కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరిస్తూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ జి.రచనశ్రీ, పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ రీతు గుండేపల్లి సూచించారు. కవాడిగూడ డివిన్‌లోని దోమలగూడ, పూల్‌బాగ్, గగన్‌మహాల్ ప్రాంతాల్లో శనివారం కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, డివిజన్ పార్టీ కార్యక్రమాల ఇన్‌చార్జ్ రీతు గండేపల్లి, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రీ శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర నాయకులు వెంకటేష్, డివిజన్ బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ఎ.ప్రభాకర్‌గంగపుత్ర, కేశవరాజు, నాయకులు శివరాజ్, వాసు, విష్ణు, శేఖర్‌లు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.



కాచిగూడ: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అగ్రరాజ్యంగా రూపొందిందని బీజేపీ కేరళ రాష్ట్ర నాయకుడు సురేష్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కాచిగూడ డివిజన్‌లోని బండల బస్తీ, లాల్‌బంగ్లా, మౌలానా ఆజాద్‌నగర్ తదితర ప్రాంతాల్లో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్‌తో కలిసి ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు 9 ఏళ్ల కేంద్ర ప్రభుత్వ విజయాలను స్థానికులకు వివరించారు. బీజేపీ నేతలు సంతోష్‌కుమార్, మహేష్, లావణ్య, భీమ్‌రాజ్, నందు, గణేష్, శ్యామ్, సాయిరాజ్, ఆర్.సంతోష్, ఎస్.రవియాదవ్ తదితరులున్నారు.

కులదూషణ సరికాదు

ముషీరాబాద్: కులదూషణను ప్రోత్సహించే ప్రవృత్తి సరికాదని బీసీ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలిపై కులదూషణకు దిగటం వంటి ఉదాహరణలు నిత్యాకృత్యాలయ్యాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం, అధికార పార్టీనేతలు, ప్రతిపక్ష నేతలు తమతమ కులాధిక్య భావనలు విడనాడి, బీసీ, బహుజన రాజ్యాంగ హక్కుల స్ఫూహావీడి ప్రవర్తిస్తే జరిగే అనర్థానికి వారే బాధ్యులవుతారని హెచ్చరించారు.

రేపు ఐదువేల మందికి అన్నదానం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సాయిబాబాకు ప్రీతికరమైన గురుపౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 3న బాగ్‌లింగంపల్లిలోని సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయ నిర్మాణ సమితి వైస్ చైర్మన్ పెద్దోళ్ల గంగారెడ్డి, ధర్మరాజ్‌గౌడ్, మేనేజర్ ప్రకాష్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు ఐదువేల మందికి అన్నదానం చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నివాళి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జంట నగరాల శాఖ ఆధ్వర్యంలో రియాజ్, విజయ్, రాజు, గౌతమ్‌ల 18వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ.. '2005 జూలై 1న జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో రియాజ్ తదితరులు హత్యగావించబడ్డారన్నారు'. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా 6 మంది టీఆర్ఎస్ మంత్రులు సమైక్యాంధ మంత్రి వర్గానికి రాజీనామా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాధ్యులను తెలుసుకోకుండా ప్రజా కళాకారులపై 'ఉపా' చట్టాన్ని మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరుణోదయ సమాఖ్య జంట నగరాల అధ్యక్షులు పోతు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

మేదర కులస్తుల అభ్యున్నతికి కృషి



అంబర్‌పేట: మేదర కులస్తుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని మేదర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పిల్లి నరహరిరావు తెలిపారు. నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నిక కావడంతో మేదర కులస్తులు శనివారం అలీకేఫ్ చౌరస్తాలోని మేదర సంఘం ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సన్మానం జరిగింది. ఉపాధ్యక్షుడిగా పిల్లి గురుమూర్తి, జొర్రిగల శ్రీధర్, కో– ఆర్డినేటర్‌గా కుమార్ మహేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శిగా పాత కోటి రామకృష్ణ, సహాయక కార్యదర్శిగా పిల్లి రామ్‌కుమార్, న్యాయ సలహాదారులుగా పాతకోటి సూర్యప్రకాష్‌లను ఘనంగా సత్కరించారు.

కేంద్రమంత్రికి శుభాకాంక్షలు



ముషీరాబాద్: న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం వేదికగా జూలై 10 నుంచి 14 వరకు జరగనున్న అంతర్జాతీయ సమావేశాలను ఉద్దేశించి ప్రధాన వక్తగా ప్రసంగించే అవకాశం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లభించడం శుభపరిణామమని ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు రోయ్యూరు శేషసాయి అన్నారు. ఇప్పటి వరకు ఈ అవకాశం లభించిన తొలి భారత పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి కావడం విశేషమన్నారు. యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ కిషన్‌రెడ్డికి ఈ ఆహ్వానం పంపిందని తెలిపారు. ఈ సందర్భంగా శేషసాయి శనివారం కిషన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ దేశాల ప్రజాప్రతినిధులు, అంతర్జాతీయ ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొనే ఈ సమావేశంలో జీ–20 దేశాల టూరిజం చైర్ హోదాలో కిషన్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

మెట్రోరైల్‌లో విద్యార్థులకు రాయితీపై హర్షం

ముషీరాబాద్: హైదరాబాద్ మెట్రోరైల్‌లో విద్యార్థులకు రాయితీతో కూడిన పాసులు జారీ చేయాలని హెచ్ఎంఆర్ఎల్ తీసుకున్న నిర్ణయాన్ని సీపీఎం నగర కమిటీ స్వాగతించింది. పాసుల జారీ వల్ల వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అధికంగా ఉన్న మెట్రోరైలు చార్జీలు తగ్గించి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం గత కొన్నేళ్లుగా ఆందోళన చేస్తోందన్నారు. హైకోర్టులో పిల్ కూడా దాఖలైందని సీపీఎం నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తెలిపారు. కనీసం విద్యార్థులకైనా చార్జీల్లో కొంత తగ్గింపు చేయడం శుభసూచకమన్నారు. మెట్రోరైల్ ప్రయాణం సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి సేవలు మెరుగుపరిచేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్ఎంఆర్ఎల్, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

వ్యక్తి హత్య కేసులో నిందితుడి రిమాండ్

అంబర్‌పేట: ఆటో డ్రైవర్ హత్య కేసు మిస్టరీ వీడింది. 24 గంటల్లో హత్య చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన శనివారం అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన విషయం తెలిసిందే. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం మేరకు అంబర్‌పేట బాపునగర్‌లో నివసించే జాకీర్ హుస్సేన్‌కు మహ్మద్ నబీ సమీప బంధువు. కాగా మహ్మద్ నబీ(27) సోదరితో జాకీర్ అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అనుమానించాడు. దీంతో గురువారం రాత్రి జాకీర్‌ను మద్యం తాగుదామని తీసుకుని అంబర్‌పేట ప్రధాన రోడ్డు పాలిటెక్నిక్ కళాశాల బస్టాపు వెనకాల ఉన్న ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లాడు. మద్యం సేవించిన అనంతరం తలపై బండరాయితో మోది హత్య చేశాడు. జాకీర్ సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నబీని తమదైన శైలిలో విచారించగా.. హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అనంతరం నిందితుడిని రిమాండ్ చేశామన్నారు.

శనిత్రయోదశి నవగ్రహ పూజలు


తైలాభిషేకం అనంతరం హారతి ఇస్తున్న అర్చకస్వామి


నల్లకుంట: శనిత్రయోదశిని పురస్కరించుకుని న్యూనల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా శనివారం గణపతికి తొలిపూజ నిర్వహించి అనంతరం అర్చక స్వాముల మంత్రోచ్ఛరణల మధ్య నవగ్రహాలయంలో శనికి తైలాభిషేకాలు నిర్వహించి నవగ్రహ పూజలు చేశారు. మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్ దంపతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



అంబర్‌పేట: ప్రజా సమస్యలపై అధికారులు అలసత్వం చేయరాదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు. శనివారం అంబర్‌పేట డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రజా సమస్యలపై పాదయాత్ర చేశారు. స్థానికులను ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోఓల్టేజీ, సీవరేజ్, వాటర్ సమస్యలు..... ఓల్టేజ్..... [note: see below]

వ్యతిరేక పరిస్థితుల నుంచి ఎదిగిన ఇనాక్



చిక్కడపల్లి: నేటి సమాజంలో ఉన్న వివక్షతల వ్యతిరేక పరిస్థితుల నుంచి ఇనాక్ శిఖరంలా ఎదిగారని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీరమణాచారి ప్రశంసించారు. శనివారం రాత్రి త్యాగరాయగానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై గానసభ నిర్వహణలో వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తాహంలో తొలిరోజు ఇనాక్ రచించిన వ్యాస పరిణామం పరిశోధనా గ్రంథాన్ని రమణాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగులో వెలువడిన వ్యాసాలను పరిశోధన అంశం గ్రహించడం ఇనాక్‌లో ఉన్న సృజనాత్మకతకు నిదర్శనమన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, సాహితీవేత్త ఆచార్య గౌరిశంకర్, పద్మావతి విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి మధుజ్యోతి, ఆచార్య సుమన్ పాల్గొన్నారు. మల్లాది ఉష శిష్యబృందం గానగోష్ఠి ఆకట్టుకుంది.

వీఆర్ఏల పదోన్నతుల జీఓను విడుదల చేయాలి



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ వీఆర్ఏలను వారి వారి అర్హతలను బట్టి వివిధ ప్రభుత్వశాఖల్లో సర్దుబాటు చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం వీఆర్ఏల పదోన్నతులకు సంబంధించిన జీఓను వెంటనే విడుదల చేయాలని వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర చైర్మన్ విజయ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో జూన్ 22న ముగిసేలోపు వీఆర్ఏల సర్దుబాటు చేయాలని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర రైతు సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదేశించినా జీఓ విడుదల కాకపోవడంతో వీఆర్ఏలు పదోన్నతులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలే అమలు కాకపోవడంతో వీఆర్ఏలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారన్నారు. సమ్మెలో ఇప్పటి వరకు 80 మంది మరణించారని ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని వీఆర్ఏల పదోన్నతులకు సంబంధించిన జీఓను వెంటనే విడుదల చేసి సీఎం మాట నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల శ్రీధర్‌గౌడ్, నర్సింహ్మారావు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, దాసరి వీరన్న, లింగరాజు, చిరంజీవి, బాలయ్య, స్వామి, సునీత తదితరులున్నారు.

కాంగ్రెస్‌సభను విజయవంతం చేయండి

ముషీరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా నేడు ఖమ్మంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు లక్షలాదిగా కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్ ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం సీఎల్పీ నాయకుడు మల్లు బట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొని బట్టి విక్రమార్కకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నగేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అతడి అనుచరులు చేరుతున్న సందర్భంగా ఈ భారీ బహిరంగసభను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందన్నారు.



పోస్టర్ ఆవిష్కరణ

కాచిగూడ: సంఘ సంస్కర్త ఆచార్య వినోభాభావే భూమిలేని పేదలకోసం సేకరించిన భూములను పేదలకే పంచాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి అన్నారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ, భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 6న ఇందిరాపార్క్ వద్ద జరిగే సీపీఐ ధర్నా వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. పార్టీ నేతలు కమతం యాదగిరి, స్టాలిన్, పడాల నళిని, నర్సింహ్మా, వెంకటేశం, శంకర్‌నాయక్, శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటస్వామి కల్యాణ్ పాల్గొన్నారు.

బోనాల ఏర్పాట్లకు ముందస్తు చర్యలు



అంబర్‌పేట: బోనాల వేడుకలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం అంబర్‌పేట మహంకాళి ఆలయ పరిసరాలతో పాటు బురుజుగల్లీ తదితర ప్రాంతాల్లో వీధిలైట్లకు మరమ్మత్తులు చేయించారు. కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో ఉన్న అన్ని దేవాలయ పరిసరాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, చుక్కా జగన్ తదితరులున్నారు.

'పోడు రైతులను దగా చేసిన ప్రభుత్వం'


మాట్లాడుతున్న రైతుకూలీ సంఘం అధ్యక్షుడు భిక్షపతి

ముషీరాబాద్: రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో పోడు సేద్యం చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇస్తామని గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ప్రకటించిన సీఎం కేసీఆర్ ఇప్పుడు కేవలం నాలుగున్నర లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇచ్చి పోడు రైతులను దగా చేశారని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల భిక్షపతి, భాస్కర్‌లు ఆరోపించారు. శనివారం రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో విద్యానగర్‌లోని సీపీభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతాంగానికి అవసరమైన పంట రుణాలను బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఐలయ్య, మొగిలి ప్రతాప్‌రెడ్డి, గంగారెడ్డి, ఎం.గిరి, ఉప్పలయ్య, ఉక్లా తదితరులున్నారు.

విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు


విద్యార్థులతో పాఠశాల రిజినల్ డైరెక్టర్ రూపారెడ్డి

అంబర్‌పేట: విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకునేలా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతామని అకాడమిక్ హైట్స్ పాఠశాల రీజినల్ డైరెక్టర్ రూపారెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన కేబినేట్‌ను ఆమె అభినందించారు. ప్రతి తరగతి, పాఠశాల మొత్తానికి వివిధ బాధ్యతలు నిర్వహించే పదవులకు నాయకత్వ లక్షణాలు ఉన్న విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. తోటి విద్యార్థులు ఓటింగ్ విధానంలో ఎన్నుకున్నారని ఎన్నికైన విద్యార్థులు తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గీతాంజలి, వైస్ ప్రిన్సిపాల్ సులక్షణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని వినతి



చిక్కడపల్లి: వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వడ్డెరల ఆత్మగౌరవ భవన నిర్మాణ ట్రస్ట్ ప్రతినిధులు రాష్ట్ర బీసీ శాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. శనివారం ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ, వైస్‌చైర్మన్ అంతయ్యలు మాట్లాడుతూ.. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని గురుకులాల్లో వడ్డెరల పిల్లలకు సీట్లు ఇవ్వాలన్నారు. బీసీ కులవృత్తుల వారికిచ్చే రూ.లక్ష సాయాన్ని వడ్డెరలకు ఇవ్వాలన్నారు. రాయి క్వారీలపై వడ్డెరలకు పూర్తి హక్కు కల్పించి పెన్షన్ ఇవ్వాలని కోరారు. డైరెక్టర్లు వెంకటేష్, సాయికృష్ణ, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

వైద్య శిరోమణి అవార్డు ప్రదానం



కాచిగూడ: మానవాళి మనుగడకు వైద్యుల సేవలు మరువలేనివని తల్లిదండ్రులు ప్రాణం పోస్తే మరో పునర్జన్మ ప్రసాదించేది వైద్యులేనని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వామన్‌రావు అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య వృత్తిలో విశిష్ట సేవలు అందించినందుకు డాక్టర్ జగన్మోహన్‌కు 'వైద్య శిరోమణి–2023' అవార్డును ప్రదానం చేసి సత్కరించారు. నిరుపేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలతో డాక్టర్ జగన్‌మోహన్ వైద్య వృత్తికే వన్నె తెచ్చారని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సౌత్ ఇండియా డైరెక్టర్ ప్రేమ్‌చంద్ మునోత్‌జైన్, యోగా ట్రైనర్ డైరెక్టర్ ఎస్.రామకృష్ణ శాస్త్రి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ టీపీ మురళీమోహన్, పోసాని సురేందర్‌కుమార్, రాజేందర్, కె.శ్యామ్‌రావు, తదితరులున్నారు.